**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఎ. రాజశేఖర్ రెడ్డి**
**మరియు**
**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. టి.వినోద్ కుమార్**

**రిట్ అప్పీల్ నెంబరు.511/2020**

**తీర్పు:-** *(గౌరవ న్యాయమూర్తి శ్రీ టి. వినోద్ కుమార్ గారిచే వెలువరించబడెను)*

గౌరవ ఏక సభ్య ధర్మాసనము వారు ఈ కోర్టులో, తేది.21-10-2020 నాడు రిట్ పిటిషన్ సంఖ్య.511/2020లో 39 మంది యొక్క అనుభవ యోగ్యతా పత్రములను పునర్ పరిశీలించమని రెండవ ప్రతివాది- తెలంగాణ రాష్ట్రం పబ్లిక్ సర్వీస్ కమిషన్ (క్లుప్తంగా, కమిషన్) వారిని ఆదేశించుటను బట్టి, అట్టి ఉత్తర్వు వలన వ్యధ చెంది, ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను. అప్పీలు దార్లు, ఏక సభ్య న్యాయమూర్తి గారి ఆదేశము సుస్థిరముగా నున్న చట్టమునకు వ్యతిరేకముగా నున్నదని, ప్రధానముగా ఎదిరించిరి.

2. ఈ కేసులోని అప్పీలుదార్లు డబ్ల్యు.పి.సంఖ్య.19232/2019లో పిటిషనర్లుగా నుండిరి. అనుకూలత కొరకు దీనిలోని కక్షిదారులు రిట్ పిటిషనులో వరుసదీరి ఉన్నారని సూచించబడెను.

3. పిటిషనర్ల తరుపున న్యాయవాది శ్రీ.ఆర్.సుభాష్ రెడ్డి గారి యొక్కయూ, మొదటి ప్రతివాది తరపున గవర్నమెంట్ ప్లీడర్ ఫర్ ఎడ్యుకేషన్ యొక్కయూ, రెండవ ప్రతివాదియైన తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరుపు న్యాయవాది శ్రీ డి.బాల కిషన్ రావు

యొక్కయూ, మూడవ ప్రతివాది తరుపు న్యాయవాది శ్రీ నిమ్మల భూపాల్ రెడ్డి యొక్కయూ, నాల్గవ ప్రతివాది తరుపు న్యాయవాది శ్రీ ఎస్.రాహౌల్ రెడ్డి యొక్కయూ, ప్రతివాదులు నెం.8 నుండి 28 వరకు గల వారి తరుపు న్యాయవాది శ్రీమతి కె.ఉదయశ్రీ పక్షముగా న్యాయవాది శ్రీ.జి. విద్యాసాగర్ గారి యొక్కయూ వాదనలు విన్నాము.

4. టూకీగా కేసులోని వాస్తవములు ఈ విధముగా నున్నవి; తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము వారిచే నడపబడుచున్న వివిధ గురుకులములు, వసతి గృహ బడులలో గల ప్రిన్సిపల్ పదవికి 304 ఖాళీలను నింపుటకు రెండవ ప్రతివాది – కమిషన్ తేది.02-06-2017 నాడు నోటిఫికేషన్ నెం.29/2017ను జారీ చేసి, దరఖాస్తులను ఆహ్వానించెను.

ఆన్ లైన్ విధానము ద్వారా, పైన చెప్పబడిన ఉద్యోగములకు దరఖాస్తు చేయు పద్ధతిని స్పష్టముగా తెలిపిరి. అట్టి నోటిఫికేషన్ ప్రకారము అభిరుచి గల అభ్యర్థులు రెండవ ప్రతివాది- కమిషన్ వారి అఫిషియల్ వెబ్ సైట్ ద్వారా ఒక్కసారే రిజిస్ట్రేషన్ చేసికొనుటకు దరఖాస్తు చేసుకోవలెను. (ఓటి ఆర్) మరియు అవసరమైన మొత్తము సమాచారమును అభ్యర్థులు  ఓటిఆర్ ద్వారానే అందించవలెను. తేది.06-06-2017 నుండి 24-06-2017 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు మరియు దరఖాస్తును లిఖిత పత్రములను దాఖలు చేసుకొనుటకు పై తేదీలను నిర్ధిష్టముగా తెలియజేసిరి. నోటిఫికేషన్ ప్రకారము ప్రాధమిక (స్కానింగ్) పరీక్ష తేది.16-07-2017 నాడు జరపవలెనుని, మరియు ముఖ్య పరీక్ష తేది.12/13.08.2017 నాడు జరపాలని నిర్ణాయించిరి. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ విధానములో పంపించిన/అప్ లోడ్ చేసిన లిఖిత పత్రములుతో పైన చెప్పిన ఉద్యోగమునకు దరఖాస్తు చేసికొను అభ్యర్థులు, ఆ విధముగా పంపినవి మాత్రమే చివరి పత్రముగా తీసికొనబడునని గ్రహించవలెను. అనగా భావిలో అట్టి అభ్యర్డులు 5 సంవత్సరముల ఉపాధ్యాయ అనుభవమును చూపు ఆధార పత్రములు, తరువాత పోస్టు గ్రాడ్యుయేషన్ లో యోగ్యతను పొందిన పత్రములు మరియు 3 సంవత్సరముల పరిపాలనా అనుభవము చూపు పత్రములను క్రొత్తగా దాఖలు చేసిననూ, ఎట్టి పరిస్థితులలోనూ అట్టి వాటిని 2వ ప్రతివాది-కమిషన్ నోటిఫెకేషన్లో నిర్ధిష్టముగా తెలిపిన చివరి గడువు తేది అనగా 24-06-

2017 తరవాత పరిగణించదని అట్టి నోటిఫెషన్ లో ఒక షరతును విధించిరి.

నోటిఫికేషన్లో విశదపర్చిన వాటిని తెలిసికొనిన తరువాత పిటిషనర్లు అట్టి ఉద్యోగ ఖాళీల కొరకు దరఖాస్తు చేసికొని ప్రాధమిక (స్క్రీనింగ్) పరీక్ష మరియు వ్రాత పరీక్ష వ్రాసిన తరువాత 1:2 నిష్పత్తిలో పిటిషనర్ల జాబితాను మౌఖిక పరీక్ష ( ఇంటర్ వ్యూ) కొరకు కుదించిరి. అయిననూ, నోటిఫికేషన్లో విశదపర్చిన షరతుల ప్రకారము లేనందున రెండవ ప్రతివాది– కమిషన్ వారిచే కొంత మంది అభ్యర్దుల దరఖాస్తులు నిరాకరించబడెను. మరియు పంపించిన లిఖిత పత్రములు పరిశీలించిన మీదట అవి సరియైనవి కావనియు, కల్పితమైనవనియు తెలిసినది. అట్టి నిశిత పరిశీలనా పద్ధతిలో, 914 మంది అభ్యర్దుల దరఖాస్తులను రెండవ ప్రతివాది– కమిషన్ వారు త్రోసిపుచ్చిరి.

5. కొంత మంది అభ్యర్థులు వారి దరఖాస్తులను రెండవ ప్రతివాది తిరస్కరించినందున, అట్టి చర్యను సవాలు చేస్తూ ఈ కోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేయగా, ఈ కోర్టులో సింగిల్ జడ్జి గారు తేది.10-04-2019 నాడు ఉమ్మడి తీర్పు ద్వారా డబ్ల్యు.పి.సంఖ్య.5672/2019 మరియు బ్యాచ్ కేసుల రిట్ పిటిషన్లను పరిష్కరించిరి. సింగిల్ జడ్జి గారు, రెండవ ప్రతివాది- కమిషన్ వారు ప్రతి ఒక్క అభ్యర్థి యొక్క తిరస్కారము కేసులో కారణములు తెలుపకుండా, ఒకే లైన్ ఉత్తర్వుతో వారిని తిరస్కరించుటను తప్పుపట్టిరిసింగిల్ జడ్జిగారు పైన తెలిపిన రిట్ పిటిషన్ల బ్యాచ్ కేసుతో, తిరస్కారమునకు గురియైన అభ్యర్దులు వారి వారి మనవులను వారి యొక్క అనుభవ యోగ్యతా పత్రములను జతచేసి, రెండవ ప్రతివాది కమిషనుకు అందజేయవలెనని, అట్టి అభ్యర్థులను ఆదేశించిరి. మరియు ప్రతీ ఒక్క అభ్యర్ధి కేసును దాని యోగ్యతలపై పరీక్షించి ప్రతీ ఒక్కరికి స్పికింగ్ ఆర్డర్ ను జారీ చేయవలెనని రెండవ ప్రతివాదిని ఆదేశించిరి. పైన జారీ చేసిన ఆదేశమును విస్తృతముగా బహిరంగ పర్చుటకు రెండవ ప్రతివాది వారి వైబ్ సైట్ లో దాని గూర్చి ప్రకటన విడుదల చేయవలెనని రెండవ ప్రతివాదిని ఆదేశించిరి. అట్టి ఆదేశాలను సారము, దాదాపు 333 మంది అభ్యర్ధులు వారి వ్యక్తిగత మానవులను సమర్పించిరి. అట్టి వాటిలో 39 మంది అభ్యర్ధుల కేసులను రెండవ ప్రతివాది- కమిషన్ వారు పరిగణలోనికి తీసుకొని, అభ్యర్ధులు నిర్ణీత తేది అనగా, 24-06-2017 కంటే

ముందుగా ఓటి ఆర్లో రిజిష్టర్ చేసికొని అప్ లోడ్ చేసిన వారి లిఖిత పత్రములను అదనముగా దాఖలు చేసిన లిఖిత పత్రములను ఆమోదించిరి.

6. అప్పీలుదార్లు– పిటిషనర్లు యొక్క ప్రధానమైన వ్యధ ఏమైనగా– ఈ కోర్టులోని సింగిల్ జడ్జి గారు రిట్ పిటిషన్ల బ్యాచ్ కేసులో జారీ చేసిన ఉమ్మడి ఉత్తర్వును అమలు పరుచు రూపములో ఆన్ లైన్ దరఖాస్తులతో పాటు అప్ లోడ్ చేసిన లిఖిత పత్రములకు క్రొత్త/అదనపు లిఖిత పత్రములను రెండవ ప్రతివాది, ఆమోదించకుండా ఉండవలసినది. 39 మంది అభ్యర్థుల పేర్లు, అనగా, ఎవరి దరఖాస్తులు మొదట తిరస్కరించబడినావో వారిని ఇంటరువ్యూ కొరకు కుదించిన జాబితాలో చేర్చుట, క్రొత్త/అదనపు లిఖిత పత్రములును ఆమోదించిన ఫలితముగా జరిగినది. అందువలన ఇంటరువ్యూ కొరకు మొదట కుదించిన జాబితాలో ఉన్న పిటిషనర్లను, ఇంటరువ్యూకు అర్హత గల అభ్యర్థుల తుది జాబితా నుండి తొలగించిరి.

మరియు 2వ ప్రతివాది-కమిషన్ వారు క్రొత్త/అదనపు లిఖిత పత్రములను ఆన్ లైన్ అప్లికేషన్లతో అప్ లోడ్ చేసిన వాటిని ఆమోదించి, తరువాత జరుగు ఎంపిక విధానమునకు యోగ్యులుగా 39 మంది అభ్యర్థులను పరిగణించి, ఇంటరివ్యూకు అనుమతించి, వారు పిటిషనర్ల కంటే ఎక్కువ యోగ్యతను పొందియున్నారని నిర్ణాయించుట ద్వారా, 1:2 నిష్పత్తిలో పరిగణించే అవకాశము నుండి పిటిషనర్లను తొలగించిరని పిటిషనర్లు వాదించిరి. ఆన్ లైన్ విధానము ద్వారా రిజిస్ట్రేషన్ ముగిసిన తర్వాత, నోటిఫికేషనులో నిర్ధిష్టముగా అనుభవము ఆవశ్యకమని తెల్పగా, అట్టి అనుభవము లేని అభ్యర్థులు పంపిన క్రొత్త/ అదనపు లిఖిత పత్రములను ఆమోదించి, వారిని అనుమతించుట వలన పెద్ద మోసము జరిగి, దుశ్చర్యకు దారి తీసినది.

7. ఆన్ లైన్ లో దరఖాస్తులు పంపుటకు నిర్ణయించిన గడువు తీరిపోయిన తర్వాత రెండవ ప్రతివాది- కమిషన్ అట్టి నిబంధనను మార్చివేసి, క్రొత్త/అదనపు లిఖిత పత్రములను అనుమతించకూడని వాటిని అనుమతించుట రెండవ ప్రతివాది – కమిషన్ వారి భ్రష్టమైన చర్య అని పిటిషనర్ల తరుపు న్యాయవాది పేర్కొనెను. అందువలన, 2వ ప్రతివాది- కమిషన్ వారి చర్య స్థిరపర్చిన చట్టము యొక్క వైఖరికి విరుద్ధముగా నున్నదని నొక్కిచెప్పిరి. పై చర్య వలన వ్యధ చెందిన పిటిషనర్లు దాఖలు చేసిన డబ్ల్యు.పి. సంఖ్య.19232/2019 ను ఈ కోర్టులోని సింగిల్ జడ్జి గారు అట్టి రిట్ పిటిషన్ ను

పరిష్కరించుచూ, 2వ ప్రతివాది-కమిషన్ వారిని, రెండవ ప్రతివాది డబ్ల్యు.పి.నెం.5672/2019 బ్యాచ్ కేసులలోని ఉత్తర్వుల వలన యోగ్యులుగా ప్రకటించిన 39 మంది అభ్యర్థుల అనుభవమును తెల్పు యోగ్యతా పత్రములను పున: పరిశీలన చేయుమని ఆదేశాలు జారీ చేయుట తగదునియూ, మరియు తేది.02-06-2017న జారీ చేసిన నోటిఫికేషన్ సంఖ్య.29/2017 ప్రకారము ఆన్ లైన్ విధానములో రిజిస్ట్రేషన్ చేసుకొని పత్రములను సమర్పించిన 39 మంది అభ్యర్థుల యోగ్యతను పరిగణించవలెనని సింగిల్ జడ్జి గారు 2వ ప్రతివాదిని ఆదేశించి ఉండవలసినది.

పిటిషనర్ల తరపు న్యాయవాది తన వదనలకు ఊతముగా "కర్నాటక స్టేట్ సిడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వర్సెస్ హెచ్.ఎల్. కావేరీ" కేసులో గౌరవ సర్వోన్నత న్యాయస్థానము వారిచ్చిన తీర్పును ఉటంకించెను.

8. అదనపు లిఖిత పత్రములను ఆమోదించుట ద్వారా ఎంపిక కాబడిన అభ్యర్థుల జాబితాలో 39మంది అభ్యర్థులను కలిపిన కారణము వలన, 2వ ప్రతివాది- కమిషన్ వారి చర్యను ప్రశ్నించగా, రెండవ ప్రతివాది- కమిషన్ తరపు న్యాయవాది ఈ విధముగా పేర్కొనెను; 2వ ప్రతివాది- కమిషన్ వారు ఈ కోర్టులో సింగిల్ జడ్జి గారు డబ్ల్యూ.పి. సంఖ్య.5672/19 మరియు బ్యాచ్ కేసులలో వెలువరించిన ఉమ్మడి ఉత్తర్వును మాత్రమే అమలు చేసిరి. కాబట్టి రెండవ ప్రతివాది చేసినది దుర్మార్గపు చర్యగా ఆపాదించరాదు. ఈ

కోర్టు వారిచ్చిన ఆదేశాల మేరకు 2వ ప్రతివాది-కమిషన్, వారి వెబ్ సైట్ లో ముందు తిరస్కరించబడిన దరఖాస్తుల వలన, అట్టి అభ్యర్థులు వారి వారి మనవులను తెలుపుకొనవచ్చునని ప్రకటన చేయగా, 330 మంది అభ్యర్థులు వారి వారి మనవులను ప్రత్యేకముగా పంపించగా, ఒక్కొక్క వ్యక్తి దాఖలు చేసిన వాటిని పరిశీలించి, 39 మంది అభ్యర్థులను అర్హులుగా పరిగణించి, ఇంటరువ్యూ కొరకు కుదించిన జాబితాలో వారిని చేర్చినారు మరియు అట్టి 39 మంది అభ్యర్థులలో, ఎవరి అభ్యర్థిత్వము యోగ్యమైనదిగా, పరిగణించిరో, దానిలో 23 మంది మహిళా అభ్యర్థులనియూ, వారు మహిళా విభాగములో నిలిపి పెట్టిన ఖాళీల భర్తీకి అర్హులుగా గుర్తించబడిరనియు పేర్కొనెను. 2వ ప్రతివాది – కమిషనర్ తరపున వాదనను కొనసాగిస్తూ, 2వ ప్రతివాది – కమిషన్ క్రొత్త/అదనపు పత్రములను ఆమోదించుట ద్వారా ఎటువంటి అక్రమమును చేయలేదని, ఒకవేళ 2వ ప్రతివాది- కమిషన్ అట్టి క్రొత్త/అదనపు పత్రములను ఆమోదించపోతే, సింగిల్ జడ్జి గారు జారీ చేసిన ఉత్తర్వులు అమలు చేయనందున కోర్టు ధిక్కార నేరమును చేసినట్లగునని తెలిపెను.

[1] (2020) 3 ఎస్సీసీ 108

9. నాల్గవ ప్రతివాది తరపు వాదన ఈ విధముగా నున్నది. 2వ ప్రతివాది-కమిషన్ వారు నాల్గవ ప్రతివాది యొక్క అభ్యర్థిత్వమును తిరస్కరించినపుడు మొదటిగా ఎటువంటి

కారణమును తెలుపకుండా, ఒకే పంక్తి గల ఉత్తర్వును జారీ చేసిరి. కాబట్టి,ప్రతివాది ఈ కోర్టులో డబ్ల్యు.పి.ని వేరే కారణముతో దాఖలు చేసినప్పటికీ, అట్టి రిట్ పిటిషన్ ను రిట్ పిటిషన్ల బ్యాచ్ కేసులో జారీ చేసిన ఉమ్మడి ఉత్తర్వు కింద పరిష్కరించిరి. ప్రధమముగా, 2వ ప్రతివాది, నాల్గవ ప్రతివాది యొక్క దరఖాస్తును తిరస్కరిస్తూ, ఎటువంటి సవిస్తరమైన కారణములను తెలుపలేదు. మరియు పిటిషనర్ పేరును 39 మంది అభ్యర్థుల జాబితాలో అదనపు పత్రములను ఆమోదించుట ద్వారా చేర్చుటను తప్పు పట్టలేము. రెండవ ప్రతివాది– కమిషన్ ఒకవేళ క్రొత్త/అదనపు పత్రములను ఆమోదించుట యుక్తము కాని పక్షములో నాల్గవ ప్రతివాది ఆన్ లైన్ విధానములో చేసిన రిజిస్ట్రేషన్ విధానమును, నాల్గవ ప్రతివాది అభ్యర్థిత్వమును త్రోసి పుచ్చుట్టకు గల కారణములను తెలుపవలెనని రెండవ ప్రతివాది ఆదేశించవలెననియూ, మరియు రెండవ ప్రతివాది– కమిషన్ పిటిషనర్ యొక్క దరఖాస్తును/అభ్యర్థిత్వమును త్రోసిపుచ్చిన కారణము వెల్లడించిన తొడనే, పిటిషనర్ రెండవ ప్రతివాది–కమిషనర్ యొక్క చర్యను ప్రశ్నించే స్వేచ్ఛను పిటిషనరుకు ముంజూరు చేయాలని వాదించెను.

10. నోటీసులు అందినప్పటికీ, 5 నుండి 7 వరకు గల ప్రతివాదుల తరపున ప్రాతినిధ్యము లేదు.

11. 8 నుండి 28 వరకు సంఖ్య గలిగిన ప్రతివాదుల తరపున వాదన ఏమనగా

ప్రతివాదులు సంఖ్య.8 నుండి 28 వరకు ఉన్నవారు మహిళా విభాగములో నిలిపి పెట్టిన ఖాళీల కొరకు పోటీ పడుచున్నారని వాదించిరి. మరియు సంఖ్య.8 నుండి 28 వరకు గల ప్రతివాదుల ఎంపికను సవాల్ చేయలేదు. పిటిషనర్లపై ఎలాంటి ప్రతికూల అభిప్రాయము గానీ, ప్రభావము గానీ పిటిషనర్ల కేసుపై లేదు. అందువలన డబ్ల్యు.పి . సంఖ్య.19232/2019లో ఇచ్చిన ఉత్తర్వు ఎలాంటి జోక్యమునకు తావివ్వదనియు, మరియు వివాదాస్పద ఉత్తర్వు అంతర్లీనముగా దానిని కాపాడుననియూ వాదించెను. అయిననూ, సీనియర్ న్యాయవాది గారు హెచ్.ఎల్.కావేరి కేసులో సర్వోన్నత న్యాయస్థానము వారు వెలువరించిన ఆదేశాలను విబేధించుట లేదు.

12. పైన తెల్పిన విషయములను తగిన రీతిలో పరిశీలించి, 2వా ప్రతివాది–కమిషన్ వారు నోటిఫికేషన్ సంఖ్య.29/2017 ననుసరించి, ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ విధానము ద్వారా పంపిన దరఖాస్తులను, గతములో ఏ అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరించెనో అట్టి అభ్యర్థుల యొక్క క్రొత్త/అదనపు పత్రములు వారి యొక్క వ్యక్తిగత మనవులతో కలిపి పంపించిన వాటిని ఆమోదించిన సంగతి వాస్తవమని ఒప్పుకొనిరి. అయిననూ, రెండవ ప్రతివాది యొక్క చర్య అనుమతించదగినదా లేక జారీ చేసిన నోటిఫెకేషనుకు అనుసరణీయముగా నున్నదా అని పరీక్షించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వములోని వివిధ వసతి గృహ విద్యా సంస్థలు–సమాజములలో గల 304 ప్రిన్సిపల్ (పాఠశాల) పదవులకు గల ఖాళీలను పూరించుటకు 2వా ప్రతివాది–కమిషన్ వారు జారీ చేసిన నోటిఫికేషన్ సంఖ్య.29/2007లో విధించిన

కొన్ని నిబంధనలను గమనించుట యుక్తమైనది.

13. నోటిఫికేషన్ లోని పేరా–1 కాజ్–2 ప్రకారము ప్రధముగా అభ్యర్ధి ఉద్యోగములకు దరఖాస్తు పెట్టుట కంటే ముందు గానే 2వ ప్రతివాది యొక్క అధికారిక వైబ్ సైట్ ద్వారా ఒక్కసారే రిజిస్ట్రేషన్ (ఓటి ఆర్) చేసికొనుట ఆవశ్యకమైయున్నది. అభ్యర్థులు కాల వ్యవధి–షరతులు, నియమకము, ఖాళీల గూర్చిన వివరములు తెలిసికొని, తృప్తిపడిన తర్వాతనే, ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసికొనవలెనని క్లాజ్3 సూచించును. ఉద్యోగమునకు కావల్సిన విద్యార్హతలు, అనుభవము అభ్యర్ధి తప్పక సంపాదించినపుడే ఆ ఉద్యోగమునకు దరఖాస్తు చేసుకొనాలని క్లాజ్ 4 తెలుపును. "ఏవిధముగా దరఖాస్తు చేసుకోవాలి", దరఖాస్తు ఫామ్ ను ఏవిధముగా అప్ లోడ్ చేసుకోవాలి, మరియు ఆన్ లైన్ లో దరఖాస్తులు పంపునపుడు అనుసరించవలసిన ఐదు అంచెల వివరములను నోటిఫెకేషన్ లోని భాగము–III తెలియ జేయును. ఈ పేరాకు చేర్చిన నోట్ 2 మరియు 3 ఈ విధముగా సూచించును.

> *2. దరఖాస్తు దారుదు దరఖాస్తుల ఫామ్ లో ఇచ్చిన వివరములు పూర్తిగా నున్నవని నిర్ణయించి, ఈ వివరముల ఆధారము గానే, కంప్యూటరులో డేటా ఎంట్రీ చేయబడును. కాబట్టి అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు ఫామ్ అప్ లోడ్ చేయునపుడు/పంపించునపుడు చాలా జాగ్రత్త వహించవలెను.*
>
> *3. అసంపూర్ణమైన/తప్పుడు దరఖాస్తు ఫామ్ పూర్తిగా తిరస్కరించబడును.ఏ రూపము గానైననూ, తరవాత అభ్యర్ధి అందించే సమాచారమును ఎట్టి పరిస్థితులలోనూ కమిషన్ వారిచే,*

*స్వీకరించబడదు.దరఖాస్తు ఫామ్ ను నింపునపుడును,దానిని పంపించునపుడును దరఖాస్తు దారులు జాగ్రత్త వహించవలెను. సూక్ష్మపరీక్ష చేయునపుడు ఏదైనా లోపామును గుర్తించినపుడు అతడు/ఆమె చివరి దశ నియామకము వీధి విధానమును చేరిననూ లేక తరువాత దశకు చేరిననూ, అట్టి వారి యొక్క అభ్యర్థిత్వము తిరస్కరించబడును.*

నోటిఫెషన్ లోని భాగము–IV లో సాధారణ నిబంధనలను పొందు పర్చిరి, మరియు క్లాజ్ 2 మరియు 6 ఈ విధముగా నున్నది:–

*నియమించిన ప్రోఫర్మాలోని దరఖాస్తులు గడువు తేదీలోగా ఆన్ లైన్ ద్వారా అందిన వాటిని మాత్రమే పరిగణలోనికి తీసుకొనబడును. మరియు ఎటువంటి విబేధాలకు కమిషన్ బాధ్యత వహించదు.*

*ప్రాముఖ్యము– అభ్యర్థులు వారి పుట్టిన తేదీ, విద్యా/సాంకేతిక అర్హతలు,వారి అనుభవము మరియు జాతి గూర్చిన విషయములు తత్కాలమునకు మాత్రము అభ్యర్థులు దరఖాస్తు ఫామ్ లో పొందు పర్చిన సమాచారముగా స్వీకరించబడును. మరియు అట్టి సమాచారమును సరిపోల్చిచూచి, కమిషన్ వారు తృప్తిపడి, ఆమోదించుట జరగాల్సి ఉండును. ఏదైనా పరీక్ష లేదా ఇంటర్వ్యూలో ప్రవేశం లేదా మెరిట్ జాబితాలో అభ్యర్థి పేరును చేర్చడం సలహా ఇచ్చిన తరువాత కూడా ఎంపిక దశలో ఉండదు.*

నియమకాము విధానాలలో అనుసరించవలసిన ముఖ్య చట్టపరమైన నిబంధనల గూర్చి పేరా 5 తెలుపును. ఎంపిక చేసే పద్ధతిని పేరా VIII విశేషముగా తెలుపును.

14. జారీ చేసిన నోటిఫికేషన్ ను తరచి చూడగా, ప్రిన్సిపల్ ఉద్యోగమునకు దరఖాస్తు చేసుకొనువారు మొట్ట మొదటి, రెండవ ప్రతివాది యొక్క అధికారిక వైబ్ సైట్ ద్వారా ఒక్కసారే వారి పేరును నమోదు చేసుకొని (ఓ టి.ఆర్) వారి విద్యార్హతలు జాతి/కులము సర్టిఫికేట్, ఆధార్ సంఖ్య మరియు సూచించబడిన ఇతర వివరములు అందజేసి, ఐడిని

(గుర్తింపు) పొందవలెను.

ఒక్కసారి అట్టి ఓటి ఆర్ చేసి, గుర్తింపు పొందిన తర్వాత నోటిఫికేషన్ లోని స్టెప్ –II లోని పేరా –IIIలోని నీటిఫికేషన్ సంఖ్యను ఎంచుకొని, ఆన్ లైన్ లో అభ్యర్థులు దరఖాస్తులు పంపవలెను. రిజిస్ట్రేషన్ జరుగక ముందు, దరఖాస్తులు పంపక ముందే అభ్యర్థులు అట్టి సమాచార వివరములు క్షుణ్ణంగా సరిచూసుకోవాలనియు, ఒకసారి పంపిన వివరములు చిట్ట చివరిగా తలంచి, వాటిని తిరిగి మార్చుటకు అనుమతించరని నోటిఫికేషనులో షరతులు నిర్ధిష్ట పరచెను.

15. అట్టి జారీ కాబడిన నోటిఫికేషన్ ను అనుసరించి, వారిని వారు అర్హులుగా గుర్తించిన అభ్యర్థులు 2వా ప్రతివాది – కమిషన్ వారి అధికారిక వైబ్ సైట్ ద్వారా ఓటి ఆర్ ను పొంది, వారి దరఖాస్తులతో పాటు అవసరమైన పత్రములను పంపిరి. అయిననూ, 904 మంది అభ్యర్థులు పంపిన దరఖాస్తులను అనర్హమైనవిగా గుర్తించి, 2వ ప్రతివాది, వాటిని తిరస్కరించెను. 2వ ప్రతివాది ప్రతీ ఒక్క అభ్యర్థికి వేరు వేరుగా, అతను/ఆమె యొక్క దరఖాస్తును తిరస్కరించుటకు గల కారణమును వివరముగా సమాచార మిచ్చుటకు బదులు, ఒకే వాక్యములో కారణము తెల్పి, తిరస్కరించబడిన దరఖాస్తు దారుల/అభ్యర్థులు పేర్ల జాబితాను ప్రచురించిరి. కొంత మంది అభ్యర్థులు, నాల్గవ ప్రతివాదితో సహా, ఎవరి దరఖాస్తులు తిరస్కరించబడెనో, అట్టి వారు ఈ కోర్టులో వేరు, వేరు రిట్ పిటిషన్లు దాఖలు

చేయగా వాటిలో ఒక రిట్ పిటిషన్ సంఖ్య.5672/2019 మరియు బ్యాచ్ కేసుగా నున్నది.కాబట్టి దాఖలు చేసిన రిట్ పిటిషన్ల ద్వారా, అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరించిన అభ్యర్థులు, చెల్లుబాటు అయ్యే కారణం లేకుండా వారి దరఖాస్తులను తిరస్కరించడంలో 2 వ ప్రతివాది చర్యను ప్రశ్నించారు మరియు ఇటువంటి చర్య సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించిందని తెలిపారు.అది వారి ఉమ్మడి కేసు, దానిలో వారికి అవసరమైన అర్హతలున్నవని వారు ప్రిన్సిపాల్ గా నియామకము పొందుటకు పూర్తి అర్హత కలిగి, ఆ ఉద్యోగమునకు తగిన వారని, వారు సంబంధిత అధికారి మంజూరు చేసిన అనుభవ యోగ్యతా ప్రామాణిక పత్రములు, జతపర్చిననూ, వారి కేసులో ఒక్క అభ్యర్థి కి ఒకే వాక్యము కారణముతో రెండవ ప్రతివాది– కమిషన్ ఏక పక్షముగా తిరస్కరించిరనియు మరియు అభ్యర్థులు పంపిన యోగ్యతా పత్రములు ఎందు వలన యుక్తమైనవి కావో, వివరణతో కూడిన కారణములను తెలుపలేదని వాపోయిరి.

16. అట్టి వాదనను ఈ కోర్టు వారు పరిగణించి, ఏవిధముగా 2వ ప్రతివాది 914 మంది అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరించుచూ, ఉత్తర్వును జారీ చేసినదో గమనించిరి. రిట్ పిటిషన్లను ఆమోదించుచూ, ఏ అభ్యర్థుల దరఖాస్తులు తిరస్కరించబడెనో, వారు ఒక్కొక్కరు వారి మనవులతో పాటు అనుభవ యోగ్యతా పత్రములను జతచేసి పంపవలెనని ఆదేశాలిచ్చెను. మరియు అట్లు వారు పంపిన పత్రములను అందుకొనిన తర్వాత, ప్రతీ ఒక్క

వ్యక్తి యొక్క యోగ్యతను పరీక్షించి, ఒక్కొక్కరికి స్పీకింగ్ ఆర్డర్లు నాలుగు వారాలలోపు జారీ చేయాలనీ, అట్టి తిరస్కారమునకు గల కారణాలను సూచించాలని రెండవ ప్రతివాది– కమిషన్ ఆదేశించిరి. అట్టి ఆదేశాను సారము, 2వ ప్రతివాదిచే తిరస్కరించబడిన 914 దరఖాస్తుల అభ్యర్థుల నుండి 330 మంది అభ్యర్థులు స్వంతముగా వారి మనవులను అనుభవ యోగ్యతా పత్రములు జతచేసి పంపగా, కొన్ని కేసులలో వారు మొదట ఆన్ లైన్ లో పంపినవే ఉన్నవి. కొద్ది కేసులలో మాత్రము అభ్యర్థులు క్రొత్త/అదనపు పత్రములు పంపిరని 2వ ప్రతివాది – కమిషన్ తరపున తెలిపిరి. 2వ ప్రతివాది తరపున ఈ విధముగా వాదించిరి ఈ కోర్టులోని సింగల్ జడ్జి గారు జారీ చేసిన ఉమ్మడి ఉత్తర్వును అమలు చేయుటకు 2వ ప్రతివాది జరిగించిన చర్య గనుక 2వ ప్రతివాది చేసిన దానిని అనుమతించవచ్చును. మరియు సింగిల్ జడ్జి గారు డబ్ల్యు.పి.సంఖ్య. 5672/2019 బ్యాచ్ కేసును పరిష్కరించునపుడు ఏదైనా క్రొత్త పత్రములను అనుమతించమని రెండవ ప్రతివాదిని ఆదేశించలేదు. వ్యక్తిగతమైన మనవులను అనుభవ యోగ్యతా పత్రములను జతచేసి పంపమని మాత్రమే అభ్యర్థులను ఆదేశించిరి. అనగా ఇంతకు ముందే అప్ లోడ్ చేసిన ప్రమాణ పత్రములని చెప్పవచ్చును. మరే ఇతర అర్థమును తెలిపిననూ, సర్వోన్నత న్యాయస్థానము వారు ఏర్పరచిన శాసనము, ఆధారపడిన శాసనము, సూచించబడి, చర్చించిన దానిని అతి క్రమించినట్లగును. అందును బట్టి, రెండవ ప్రతివాది నుండి ఆశించు

అర్థము తప్పు స్థానములో పడును.

17. దానికి వ్యతిరేకముగా, డబ్ల్యు.పి.సంఖ్య.5672/2019 మరియు బ్యాచ్ లో పిటిషనర్లు తెలిపిన వాటిని గమనించి, ఈ కోర్టు యొక్క సింగల్ జడ్జి గారు, 2వ ప్రతివాది పిటిషనర్లు యొక్క ప్రామాణిక అనుభవ యోగ్యతా పత్రములను సరియైన దృష్టితో పరిశీలించలేదని, 2వా ప్రతివాది జారీ చేసిన తిరస్కార ఉత్తర్వులను తప్పుపట్టుచూ, రూఢియైన పరిష్కారమును చూపిరి. డబ్ల్యు.పి.సంఖ్య.5672/2019లో జారీ చేసిన ఉత్తర్వులోని సంబంధిత భాగము ఈ క్రింది విధముగా నున్నది:–

*'ఈ కోర్టువారు కక్షిదారుల వ్యతిరేక వాదనలు పరిశీలించిన తర్వాత, తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు సవిస్తరమైన కారణములు తెలుపకుండా, దాదాపు 914 కేసులను తిరస్కరించిరని మా పరిశీలనాత్మక అభిప్రాయము. వివాదాస్పద తిరస్కార ఉత్తర్వును తరచి చూడగా, అట్టి ఉత్తర్వును బుద్ధినుపయోగించకుండా జారీ చేసిరని స్పష్టమైనది. ఎస్.నెం.17కు వ్యతిరేకముగా "పరిపాలనా అనుభవము లేదు" అనియూ ఎస్.నెం.21కు వ్యతిరేకముగా "బోధనా అనుభవము లేదు" అనియు చెప్పుట వలన అట్టి విధమైన తిరస్కార ఉత్తర్వు నిరంకుశమైనది మరియు అటువంటిది అంగీకరించబడదు. పిటిషనర్లు అవసరమైన అనుభవ యోగ్యతా పత్రములు, అనగా బోధనా అనుభవము మరియు పరిపాలనా అనుభవము రెండింటిని పంపించిననూ, ఒక్కొక్కరి కేసును ప్రత్యేకముగా పరిశీలించకుండా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు 31 పేజీల తిరస్కార ఉత్తర్వు ద్వారా తేలిక గానూ మరియు ఒక్కొక్క అభ్యర్థికి వ్యతిరేకముగా ఒకే వ్యాకములో కారణము తెల్పుతూ, వారిని తిరస్కరించిరని పిటిషనర్లు వాదించిరి. ( ఇప్పుడు దీనిని మేమే అండర్ లైన్ చేయుచున్నాము) తిరస్కార ఉత్తర్వును ఈ విధముగా ప్రారంబించుట గమనిస్తే, ఆస్తికి కలుగుతుంది: "నోటిఫికేషన్ సంఖ్య.29/2017 ద్వారా ప్రకటించిన పాఠశాల ప్రిన్సిపల్ (ఉన్నతోపాధ్యాయ) పదవికి ఈ క్రింద చూపిన అభ్యర్థులు, వారి హాల్ టికెట్లలో తెలిపిన అనేక కారణముల వలన తిరస్కరించబడిరి."*

*ఒక్కొక్క అభ్యర్థికి ఒకే వ్యాక్యములో కారణము తెల్పుచూ తిరస్కరించుట వలన వారి బుద్ధి నుపయోగించకుండా అట్టి తిరస్కార ఉత్తర్వులు జారీ చేసిరని తెలియుచున్నది. అభ్యర్థుల కేసులను డిఇకో గారి నివేదిక ఆధారముగా తిరస్కరించిరని, స్టాండింగ్ కౌన్సిల్ గారు చేసిన వాదన నిజమైతే, మరి తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషనర్ వారు డిఇఓ గారి నివేదిక ఆధారముగా ప్రతీ ఒక్కొక్కరికి వ్యతిరేకముగా తిరస్కార ఉత్తర్వులను జారీ చేసి ఉండాలి. కానీ, అట్టి ప్రయత్నము జరగలేదు. అందువలన, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు జారీ చేసిన వివాదాస్పద తిరస్కార ఉత్తర్వులు తిరస్కరించబడదగినవని ఈ కోర్టు వారి ఖచ్చితమైన అభిప్రాయము.*

18. ఉత్తర్వులోని పై భాగము చదివినపుడు కేసులోని పిటిషనర్లు అన్ని అవసరమైన పత్రములను దరఖాస్తులతో పాటు పంపిరనియూ, వాటిని 2వ ప్రతివాది– కమిషన్ వారు పరిగణించుటలో విఫలమైనందున వారి దరఖాస్తులను తిరస్కరించిరని తెలియుచున్నది. పిటిషనర్ల తరపు వాదనలు గమనించిన తర్వాత ఈ కోర్టు యొక్క సింగిల్ జడ్జి గారు పిటిషనర్ల దరఖాస్తులను ఒక్కొక్క దానిని పరిగణలోనికి తీసుకోవాలనియూ, అభ్యర్థులు వారు ఒక్కొక్కరిగా వ్యక్తిగత మనవులను పంపుటకు వారిని అనుమతించవలెననియు 2వ ప్రతివాది–కమిషన్ ను ఆదేశించిరి.

19. 2వ ప్రతివాది–కమిషన్ వారు జూన్, 2017 లో నోటిఫికేషన్ సంఖ్య. 29/2017 జారీ చేయగా, ఆ సమయములోనే ఆన్ లైనులో దరఖాస్తు ఫార్మ్లతో పాటు అప్ లోడ్ చేసిన పత్రములు కాకుండా, క్రొత్త/అదనపు పత్రములను కూడా తీసుకొనుటకు రెండవ ప్రతివాదిని సింగిల్ జడ్జి గారు అనుమతించుట, ఆదేశించుట ఊహాజనితము కాదని ఈ

కోర్టు వారి అభిప్రాయము.2వ ప్రతివాది–కమిషన్ వారు, తిరస్కరించబడిన అభ్యర్థులు వారి వ్యక్తిగత మనవులను వారి అనుభవమును తెలుపు యోగ్యతా పత్రములను జతపర్చి పంపాలని సింగిల్ జడ్జి గారు అభ్యర్థులను ఆదేశించినందుననూ, అట్టి వాటిని, ఒక్కొక్కరి కేసును వాటి యోగ్యతను విడిగా పరిశీలించి, 2వ ప్రతివాది ఆమోదించాలని 2వ ప్రతివాదిని ఆదేశించినందు వలననూ, 2వ ప్రతివాది సింగిల్ జడ్జి గారిచ్చిన ఉమ్మడి ఉత్తర్వును ఆచరించుట మాత్రమే 2వ ప్రతివాది చేసెనని వాదనా పరంగా చెప్పిననూ, ప్రతి ఒక్క పిటిషనర్ ప్రమాణ పూర్వకముగా రిట్ అప్పీలులో నొక్కి చెప్పి, ఈ కోర్టులో దాఖలు చేసిన విషయాలకు వ్యతిరేకముగా, తిరస్కరించబడిన అభ్యర్థులు క్రొత్త/అదనపు పత్రములు దాఖలు చేయుటకు అట్టి ఆదేశము ద్వారా అనుమతించబడిరని అర్థము చెప్పు కోరాదు. మరియు రెండవ ప్రతివాది యొక్క అట్టి వాదనను అంగీకరించినచో, జారీ చేయబడిన నోటీసు ప్రకారము దరఖాస్తులు పంపుట, వ్రాత పరీక్ష పూర్తి ఆగుట, స్క్రీనింగ్ పరీక్ష జరుగుట, మొత్తము ప్రక్రియ జరిగి 2 సంవత్సరాల కాలము గడిచినందున జారీ చేసిన నోటిఫికేషనులో విధించిన నిబంధనల మార్పును అవకాశము కల్పించబడును.

20. గౌరవ సర్వోన్నత న్యాయస్థానము గతములో 1965వ సంవత్సరములో “సి. చెన్న బసవత్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ***మైసూర్ మరియు ఇతరులు" కేసులో ప్రభుత్వములో ఉద్యోగ నియామకములు చేయునప్పుడు ఏవిధముగా వ్యవహరించ వలెనో*** తెలుపుచూ, ఈ విధముగా పరిశీలన చేసెను:–

*"ప్రభుత్వము వారు 24 పేర్లను సిఫారసు చేయగా, కమిషన్ వారు ఒక్క పేరును కూడా వినాయించకుండా, మునుపు వారిలో కొంత మంది ఇతరుల వలె సమానముగా పై స్థాయిలో లేరని వారి తీర్పు ద్వారానే తిరస్కరించినప్పటికీ, వారిని కూడా ఆమోదించుట ఆశ్చర్యము గొల్పుచున్నది. ప్రజా నియామకాలతో వ్యవహరించడం వల్ల పబ్లిక్ సర్వీస్ కమిషన్ పనితీరుపై అపనమ్మకం ఏర్పడే అవకాశం ఉంది.*

ఐననూ, ప్రభుత్వ ఉద్యోగ నియామకములు చేయునపుడు సర్వీస్ కమిషన్ వారి నడవడికలో మార్పును నాలుగు దశబ్దాల తర్వాత కూడా ఎదురు చూచుటను అర్ధము చేసికొలేము. ఎందుకంటే, ఎప్పుడైనా సాధారణ నియామకము జరిగినపుడు అట్టి నియమకాము ఏదో ఒక రకమైన వివాదములో చిక్కుకొనుట అందరికి తెలిసిన విషయము.

21. 'తేజ్ ***ప్రకాష్ పాఠక్ మరియు ఇతరులు వర్సెస్ రాజస్థాన్ ఉన్నత న్యాయస్థానము మరియు ఇతరులు' కేసులో సర్వోన్నత*** న్యాయస్థానము యొక్క త్రిసభ్య ధర్మసనము వారు సర్వోన్నత న్యాయస్థానము యొక్క ఎక్కువ సభ్యులు గల ధర్మాసనము వారు ఈ కేసును సూచించుచూ, సూత్రములను అమలు చేయు విషయముగా "రూల్స్ ఆఫ్ ది గేమ్" ను పరిశీలించాలని కొరిరి. మరియు మార్పు కోరినపుడు మరింత కఠినమైన పరీక్ష జరపాలని, ఎవరైతే యోగ్యతా ప్రమాణములో మార్పు వ్యవహారమును చేసెదరో అట్టివారు పరిశీలించవల్సిన దానిని ఈ విధముగా తెల్పిరి:–

*"ప్రభుత్వము లేక దాని సంస్థలు "రూల్స్ ఆఫ్ ద గేమ్" యోగ్యతా ప్రమాణము విధించుట వరకూ జోక్యము చేసికొనుట అనుమతించరాదనేది అభివందన*

*సూత్రమని నిస్సందేహముగా చెప్పవచ్చును. సి. చెన్న బసవత్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ వగైరా, కేసులో, నియామక ప్రక్రియలోనూ, దాని ఫలితాలలోను తప్పు జరగకుండా నిరోధించుటకు 'రూల్ ఆఫ్ గేమ్'ను పాటించిరి.*

22. 'కర్నాటక స్టేట్ సీడ్స్ డెవలప్ మెంట్ కొర్పోరేషన్ లిమిటెడ్ ***వర్సెస్ హెచ్. ఎల్. కావేరి' (సూప్ర) కేసులో ఇటీవల వెలువడిన*** తీర్పుపై పిటిషనర్ తరపు న్యాయవాది ఆధారపడెను. తదుపరి, కర్నాటక ఉన్నత న్యాయస్థానము వారి ద్వి సభ్య ధర్మాసనము వారు రిట్ అప్పీలులో అప్పిలెంట్ కొర్పోరేషన్ వారు ప్రతివాది యొక్క హక్కును పరిశీలించి, ప్రతివాది ముందు దరఖాస్తుకు జత చేయని వర్క్ అనుభవ యోగ్యతా పత్రము గూర్చి గమనించాలని ఆదేశిస్తూ ఇచ్చిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా దాఖలు చేసిన

ఎఫ్.ఎల్.పిని సర్వోన్నత న్యాయస్థానము వారు ఆమోదిస్తూ,ఈ విధముగా తీర్మానించిరి:–

---

2 (1965) 1 ఎస్ సి ఆర్ 360 = ఎయిర్ 1965 ఎస్ సి 1293
3 (2013) 4 ఎస్సీసీ 540

> *14. ఒరిజినల్ రికార్డులు పరిశీలించిన తర్వాత మొదటి ప్రతివాది తన దరఖాస్తు పత్రముతో తన అనుభవ యోగ్యతా పత్రమును జత, చేయలేదని, మరియు ఆమె ప్రమాణ పూర్వకముగా ఇచ్చిన స్టేట్ మెంట్ తప్పుగా తెలినదని, అందువలన తేది.11-11-2013 నాటి ప్రకటననుసరించి, ఆమె దరఖాస్తును తిరస్కరించుట సరియైనదేననీ, కార్పొరేషన్ వారు ఇందు మూలముగా తిరస్కరించుటకు ఎలాంటి కారణాలు ఇవ్వనక్కర లేదని*

*మరియు అట్టి కారణములు ముందే కోర్టులో వెల్లడించిరనియూ, ఏక సభ్య ధర్మసనము వారు వాటిని వారి తీర్పులో పేర్కొనిరన్న విషయములలో విభేధము లేదని తీర్మానించిరి.*

*15. జరిగిన పరిస్థితులలో, తేది.11-11-2013 నాటి ప్రకటన ప్రకారము దరఖాస్తుతో పాటు అనుభవ యోగ్యతా పత్రమును జత చేయుట అవసరమైయుండగా, మొదటి ప్రతివాది ఆ విధముగా చేయకపోవుట వలన అట్టి దరఖాస్తును కార్పొరేషన్ వారు వారి నిర్ణయ ప్రక్రియలో తిరస్కరించుటలో మేము ఎలాంటి తప్పును కనుగొనలేదు.*

23. పైన తెలిపిన దాని ప్రకారము, గేమ్ లోని నిబంధనలను, నియామక ఎంపిక ప్రక్రియ మధ్యలో గాని, ఎంపిక చేయునపుడు గాని, ప్రక్రియ జరిగిపోయిన తర్వాత గాని, మార్చుటకు అనుమతిలేదనియూ, ఆ విధంగా మార్చుట సరికాదనియు స్థిరపర్చ బడినట్టి శాసనము. ప్రస్తుత కేసు లోని సంగతులలో కూడా, రెండవ ప్రతివాది క్రొత్త/అదనపు పత్రములు తీసికొనకూడదని, తిరస్కరించబడిన అభ్యర్థుల నుండి ఆమోదించకుండా ఉండవలసినది అందువలన "చేర్పులు లేవు/ మార్పు అనుమతించరు" అన్న నోటిఫికేషన్ లో విధించిన షరతును లక్ష్య పెట్టకుండా వాటిని ఆమోదించిరి. పైన తెల్పిన స్థిర పర్చబడిన శాసనము దృష్ట్యా, ఏ అభ్యర్థులు ఆన్ లైన్ లో పంపిన దరఖాస్తులు నోటిఫికేషన్ ప్రకారము లేవో, వాటిని ఇంత కృతము తిరస్కరించగా అట్టి అభ్యర్థుల నుండి రెండవ ప్రతివాది-కమిషన్ క్రొత్త/అదనపు పత్రములు ఆమోదించుట/అనుమతించుట సరికాదు మరియు

సమర్ధనీయము కాదు.

24. ఆ విధముగా డబ్ల్యూ.పి.సంఖ్య.5672/2019 మరియు బ్యాచ్ కేసులోని ఉత్తర్వు ద్వారా, ఓటి ఆర్ విధానము ద్వారా ఆన్ లైనులో పంపిన పత్రములకు అదనముగా అభ్యర్థులు తాజా /క్రొత్త అనుభవ యోగ్యతా పత్రములను పంపుటకు అనుమతించబడిరని రెండవ ప్రతివాది–కమిషన్ తప్పుగా అర్థము చేసికొనిరని మా అభిప్రాయము.

25. పైన తెల్పిన వాటి దృష్ట్యా, 39 మంది అభ్యర్థులు పంపిన క్రొత్త/అదనపు పత్రములు రెండవ ప్రతివాది పరిశీలించుట సరియైన చర్య కాదని పిటిషనర్లు ఆక్షేపించినందున, ఏక సభ్య ధర్మాసనము వారు, 39 మంది అభ్యర్థుల అనుభవ యోగ్యతా పత్రములను పున:పరిశీలన చేయమని 2వ ప్రతివాది– కమిషన్ ను ఆదేశించుట సమ్మతము కాదని ఈ కోర్టు వారి అభిప్రాయము.

26. ఆ ప్రకారముగా రిట్ అప్పీలు ఆమోదించబడినది. 39 మంది అభ్యర్థులు ఆన్ లైన్ ఓటి ఆర్ విధానములో దరఖాస్తులను పంపిన తర్వాత, క్రొత్త అనుభవ యోగ్యతా పత్రములను పంపితే వాటిని పున: పరిశీలన చేయమని ఏక సభ్య ధర్మసనము వారిచ్చిన ఆదేశము ఇందు మూలముగా కొట్టి వేయబడినది. దరఖాస్తులు తిరస్కరించినబడిన అభ్యర్థులు క్రొత్త/అదనపు పత్రములు మరియు అనుభవ యోగ్యతా పత్రములను రెండవ ప్రతివాది– కమిషన్ అనుమతించుట సరియైన చర్య కాదని తీర్మానించిరి మరియు 39

మంది అభ్యర్థులు పంపించినట్టి క్రొత్త/అదనపు పత్రములు ఆమోదించిన 2వ ప్రతివాది చర్య కూడా తిరస్కరించదగినది.

ఈ 39 మంది అభ్యర్థులలోప్రతీ ఒక్కరూ దరఖాస్తుతోపాటు ఆన్ లైన్ విధానములో అప్ లోడ్ చేసిన పత్రములను మాత్రమే పరిశీలించాలని రెండవ ప్రతివాది- కమిషన్ వారిని ఇందు మూలముగా ఆదేశించడమైనది. ఒకవేళ అట్టి పత్రములను వాటి యోగ్యతపై మునుపు పరిశీలించినట్లైతే వాటిని మాత్రమే పరిశీలించాలని, మరియు ఒక్కొక్కరికి స్పికింగ్ ఆర్డర్ జారీ చేయాలని, అభ్యర్థులకు వ్యక్తి గతముగా పంపాలని, డబ్ల్యూ.పి. సంఖ్య.5672/2019 మరియు బ్యాచ్ కేసులో ఈ కోర్టు వారిచ్చిన ఉత్తర్వు ప్రకారము పై విధముగా చేయాలని తీర్మానించిరి.

27. నాల్గవ ప్రతివాది అభ్యర్ధనను యోచించినపుడు ఈ ప్రతివాది కూడా 39 మంది అభ్యర్థులతో కలిసే ఉన్నాడు. మరియు వారి క్రొత్త/అదనపు పత్రములు ఆమోదించినపుడు ఈ ప్రతివాది యొక్క పత్రములు కూడా ఆమోదించబడినవి. ఆ విధమైన అభ్యర్ధన వలన మాత్రమే కాక, నాల్గవ ప్రతివాది యొక్క అభ్యర్థిత్వము కూడా అర్హమైనదిగా నున్నది. కావున 2వ ప్రతివాది- కమిషన్ క్రొత్త/అదనపు పత్రములు ప్రమేయము లేకుండా అతని దరఖాస్తును యోగ్యత ప్రకారము అనుమతించవలెను. మరియు సహేతుకమైన ఉత్తర్వును జారీ చేసి నాల్గవ ప్రతివాది- అభ్యర్థికి అట్టి ఉత్తర్వులను పంపవలెను. అట్టి సమాచారము

అందిన తరువాత, ఒకవేళ అట్టి ఉత్తర్వు వలన 4వ ప్రతివాది వ్యధ చెందితే వేరే మార్గములను చూచుకొనవలెను.

28. ఈ తుది తీర్పును బట్టి, ఇతరత్రా పిటిషన్లు ఏమైనా ఉంటే, అవి కూడా పరిష్కరించబడినవి. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

.........................................................

**న్యాయమూర్తి, ఎ.రాజశేఖర రెడ్డి**

.........................................................

**న్యాయమూర్తి, టి. వినోద్ కుమార్**

తేదీః 12.02.2021